

2

డైట్ చార్జీలపెంపుతో విద్యార్థులకు మంచి ఆహారం

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 15 డిసెంబరు, 2024 | పేజీలు : 4

# స్మగ్లర్‌కా హుకుం!

## వచ్చి కలిసేది లేదా... మీ పై అధికారులే వచ్చి కలిసిపోతారు..మీరెంత?

**రేషన్ బియ్యం స్మగ్లర్ల ఆగడాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయి. ప్రజల మాన, ప్రాణాలను, ఆస్తులను రక్షించే మూడు సింహాలనే శాసించే స్థాయికి ఎదిగారు. స్మగ్లింగ్‌లో కీలక వ్యక్తులైన ఓ ఫంక్షన్ హాల్, ప్రైవేట్ ఆసుపత్రి నిర్వహకులు ఇద్దరు కొంత మంది అవినీతి అధికారులు వారికి అంటకాగడంతో అందరు అలాగే ఉంటారు అనుకొని మచ్చలేని అధికారులను కూడా తమ వైపుకు తిప్పుకునేందుకు మమ్ములను వచ్చి కలిసేది లేదా.. మీ పై అధికారులే వచ్చి మమ్ములను కలుస్తారు.. మీరెంత అంటూ హుకుం జారీ చేస్తున్న పరిస్థితి.**



**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** రేషన్ బియ్యం స్మగ్లింగ్ చేస్తూ వందల కోట్లకు పడగలెత్తిన స్మగ్లర్లలో కీలకమైన ఫంక్షన్ హాల్, ప్రైవేట్ ఆసుపత్రి నిర్వహకులు ఇద్దరు కలిసి కొంత మంది నిజాయితీగల పోలీస్ అధికారులను నిత్యం బ్లాక్‌మెయిల్ చేస్తూ వేధిస్తున్నారు. మమ్ములను వచ్చి కలిసేది లేదా.. మీ పై అధికారులే వచ్చి మాకు సెల్యూట్ కొట్టి మేము ఇచ్చే నజరానాలు తీసుకోని మా ఫంక్షన్ హాల్‌లో, ఆసుపత్రి పై భాగంలో ఏర్పాటు చేసిన లగ్జరీ రూముల్లో విందులు, వినోదాల్లో మునిగి తేలుతారు. మీరెంత అంటూ నేరుగా బెదిరింపులకు పాల్పడుతున్నారు. మీరు వచ్చి మమ్ములను కలవకుంటే జిల్లాలో ఏలా పని చేస్తారో చూస్తాం. అధికార, ప్రతిపక్షం నాయకులు అంత మా వైపే ఉన్నారు అంటూ వారిని తమవైపుకు మలుపుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరువాత వారికి అనుగుణంగా అంటకాగి ఉన్న అధికారులు బదిలీపై వెళ్లడంతో నూతనంగా వచ్చిన వారు స్మగ్లర్ల మాట వినకపోవడంతో నేరుగా హుకుం జారీ చేస్తున్నారు.

**వందల కోట్ల రేషన్ దందా**
**సూర్యాపేట నుండి కాకి నాడ వరకు...**

సూర్యాపేట జిల్లాకు చెందిన రేషన్ స్మగ్లర్లు వందల కోట్ల దందాను కొనసాగిస్తున్నారు. జిల్లాలోని రేషన్ డీలర్ల ద్వారా కిలో రూ. 12 నుండి 15ల వరకు కొనుగోలు చేసి రాష్ట సరిహద్దు దాటించి కాకినాడ, రాజమండ్రి పోర్టుల ద్వారా ఆఫ్రికన్ దేశాలకు తరలిస్తూ మూడింతల లాభాన్ని అర్జిస్తున్నారు. వీరి స్మగ్లింగ్ కొంత మంది పోలీస్ అధికారులు కొమ్ము కాస్తుండడంతో వీరు వందల కోట్లకు పడగలెత్తారు. తమ నుకాదని రేషన్ బియ్యం ఇవ్వని డీలర్లపై సివిల్ సప్లయి అధికారులతో అక్రమ కేసులు బనాయించి డీలర్‌షిప్‌ను కూడా రద్దు చేయించిన సందర్భాలు లేకపోలేదు. దీంతోనే డీలర్లు విధిలేని పరిస్థితిలో రేషన్ బియ్యాన్ని వారికి కట్టబెడుతున్నామని పలువురు వాపోతున్నారు.

**రేషన్ స్మగ్లింగ్‌లోనే కాదు...! రియల్ ఎస్టేట్, వైద్య రంగంలో కూడా**

ఈ ఇరువురు రేషన్ స్మగ్లింగ్‌నే కాకుండా రియల్ ఎస్టేట్, వైద్య రంగాల్లో గత కొన్నేళ్లుగా జిల్లానే శాసిస్తున్నారు. సూర్యాపేట పట్టణం జిల్లా కేంద్రంగా ఏర్పడిన తరువాత రియల్ ఎస్టేట్ రంగం మహానగరానికి ధీటుగా ఉండడంతో అందులో కూడా కోట్లాది రూపాయల పెట్టుబడులు పెట్టి వ్యాపారం సాగించారు. కొంత మంది ప్రముఖ వ్యాపారులతో చేతులు కలిపి ప్రభుత్వ భూములతో పాటు వివాదంలో ఉన్న భూములను కొనుగోలు చేసి తమకు అనుకూలంగా ఉన్న పోలీసుల సహకారంతో అదిరించి బెదిరించి పెద్ద ఎత్తున లబ్ది పొందారు. ఈ వ్యాపారంలో కొంత మంది పోలీస్ ఉన్నతాధికారులను కూడా భాగస్వాములను చేయడం గమనార్హం. అంతే కాకుండా కరోనా సమయంలో వైద్య రంగంలో అరంగ్రేటం చేసి రెమిడి సివిఆర్ ఇంజక్షన్ బ్లాక్ దందాకు తెర లేపి లక్షలు గడించారు. ఇటీవల కాలంలో స్కానింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి చట్ట విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు చేసి ఆడ శిశువు తెలితే గర్భవిచ్చిత్తి చేస్తూ ధనార్జనే ధ్యేయంగా ఆసుపత్రిని నిర్వహిస్తున్నారు. వీరు చేసే అక్రమాలన్నింటికి పోలీస్ శాఖలోని ఉన్నతాధికారులే కాకుండా వారు చేసే వ్యాపారలకు సంబంధిత శాఖ అధికారులను ముడుపులు ముట్టజెప్పి తమవైపుకు తిప్పుకున్న పరిస్థితి. ఇలా చెప్పుకుంటూ పోతే వీరి అక్రమాల చిట్టా అంత ఇంతా కాదు. ఉండేందుకు నిలువ నీడ, తినేందుకు తిండిలేక అలమటించిన వీరు పదేళ్ళ కాలంలోనే అక్రమ వ్యాపారాలతో వందల కోట్లకు పడగలెత్తారు. దీనిపై రాష్ట స్థాయి ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి వీరి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివితేనే విజయం

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**'సర్వేల్'లో విద్యనభ్యసించిన వారు ఉన్నత స్థితికి**

కలెక్టర్ హనుమంతరావు



# విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

## భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం విద్యార్థుల ధ్యేయం :ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**ప్రజా పక్షం/ నిడమనూరు:** విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించి వారి సంక్షేమానికి పాటుపడడం ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం విద్యార్థుల ధ్యేయం కావాలని నాగార్జునసాగర్ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు శనివారం అయన నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని నిడమనూరు మండలం, వేంపాడు వద్దగల తెలంగాణ బీసీ గురుకుల బాలుర పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు ,కామన్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో చలకుర్తిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు ఈనెల 29న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలోనిడమనూరు మండల ప్రత్యేక అధికారి ,గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, బీసీ గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ స్వప్న ,తహసిల్దార్



కృష్ణయ్య, మార్కెట్ చైర్మన్ అంకత సత్యం, పాఠశాల ప్రిన్సిపల్ రాంబాబు, మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మే రెడ్డి వెంకట్ రాహుల్, ముంగి శివమరియ, ఎడవల్లి వల్లభ రెడ్డి, కొండ శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ విజయ్ కుమార్, పగిళ్ల శివ, మేరెడ్డి వెంకటరమణ తదితరులు ఉన్నారు.



## పేద విద్యార్థుల సంక్షేమానికి కృషి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టళ్లలో విద్యనభ్యసించే పేద విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూను ఆయన పట్టణంలోని బీసీ గురుకుల పాఠశాలలో ప్రారంభించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి బడుగు, బలహీనవర్గాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకోని మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచారన్నారు. వార్డెన్లు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. నాయకులు పగిడి జీడయ్యయాదవ్, పోలగోని వెంకటేష్‌గౌడ్, ఎస్‌ఐ సుధీర్‌కుమార్, సైదులునాయక్, ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దత్త జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైల్వే కాలనీ శ్రీసాయి దత్త ఆశ్రమంలో దత్త జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఐదు గంటలకు ఆలయంలోని దత్తాత్రేయుడి, నాగసాయి విగ్రహానికి పంచామృతాలు, పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పల్లకి ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, మట్టయ్య, సోమన్న,జానకిరాముడు, వెంకటేశ్వర్లు, జగన్నాధరావు, సత్యనారాయణ, అంజిబాబు, విక్రమ్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నెం.60, 61లో స్థలాలను కొనుగోలు చేసిన వారిని ఆదుకోవాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని తాళ్లగడ్డ శివారులోని సర్వే నెం.60, 61లలో ఇండ్ల స్థలాలను కొనుగోలు చేసిన బాధితులను ఆదుకోవాలని పలువురు కాలనీవాసులు కౌన్సిలర్ రమేష్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకుడు వెంకన్నలతో కలిసి సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందచేశారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ తాము ఐదు సంవత్సరాల క్రితం ఇంటి నిర్మాణం కోసం ఇట్టి స్థలంలో భూమిని కొనుగోలు చేశామని, పత్రికల ద్వారా తమకు ఈ స్థలం ప్రభుత్వ భూమని తెలిసిందని అన్నారు. పేదవారమైన తాము ఇట్టి స్థలంలో ఇండ్లు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గౌరి, మల్లయ్య, జానిపాషా, వెంకటేశ్వర్లు, నాగరాజు పాల్గొన్నారు.




## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**ప్రజాపక్షం/మోటకొండూరు:** సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ పాఠశాలలో, హాస్టల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయక చర్యలు తీసుకుంటుందని మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్‌లు అన్నారు. వారు శనివారం మోట కొండూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బా పూలే బాలికల గురుకుల పాఠశాలలో ఇటీవల ప్రభుత్వం పెంచిన డైట్ కాస్మోటిక్ చార్జీల చార్ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహాలు పేద విద్యార్థులకు వరం అని, పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా డైట్,




కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని తెలిపారు. ఆలేరు మార్కెట్ కమిటి డైరెక్టర్ తండ రంగయ్య, మాజీ జెడ్పిటిసిలు కోంతం మోహన్ రెడ్డి, గంగాపురం మల్లేష్, మాజీ ఎంపిటిసి బాల్ద రామకృష్ణ, భూమండ్ల శ్రీనివాస్, జూకంటి మధు, సూపరింటెండెంట్ యశోద, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం 62వ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/యాదాద్రి :** పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం భువనగిరి 62వ ఆవిర్భావ దినోత్సవం మరియు 8వ వార్షిక క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా.మనోహర్ రావు హాజరయ్యారు. గౌరవ అతిథులుగా డా.రాజ్కుమార్, మితిన్ రాజ్, కరణ్ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రిన్సిపాల్ ఎన్.చంద్రమౌళి నాయకత్వంలో గార్డ్ ఆఫ్ ఆనర్తో ఈ వేడుక ప్రారంభమైంది. అనంతరం జెండా ఆవిష్కరణ మరియు దీపప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన స్వాగత నృత్యం మరియు దేశభక్తి గీతం భారత కా స్వర్ణిమ్ గౌరవ్ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే నృత్యాన్ని ప్రదర్శించి భారత దేశ వైవిధ్యాన్ని ప్రతిఫలించారు. క్రీడా దినోత్సవం విద్యార్థుల క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించడానికి వేదికగా నిలిచింది. మార్చ్ పాస్ట్, టార్చ్ బేరింగ్ వేడుక, మాస్ డ్రిల్, అక్రోబాటిక్స్, యోగ ప్రదర్శనలు విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తెచ్చాయి. వివిధ క్రీడా పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు పురస్కార ప్రదానోత్సవంలో బహుమతులను అందజేశారు.

## డైట్ చార్జీలపెంపుతో విద్యార్థులకు మంచి ఆహారం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన సందర్భంగా శనివారం మండల పరిధిలోని దేశ్‌ముఖి గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ నర్సింగ్ రావు, డిఐజి నారాయణ నాయక్, జిల్లా స్పోర్ట్స్ అధికారి ధనుంజయలు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల వలన విద్యార్థులకు మంచి ఆహారం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అధికారులు నాయ



కులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగభూషణం చారి, అసిస్టెంట్ ప్రిన్సిపల్ వసంత, డిప్యూటీ వార్డెన్ వెంకటేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్‌వి మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని అల్లం కిరణ్ మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ టాలెంట్ టెస్ట్‌లో స్థానిక ఎస్వీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వ్యాసరచన పోటీల్లో నవ్యశ్రీ, నిహారిక, సైన్స్ టాలెంట్‌లో ఓరుగంటి పార్థు, శశాంక్‌కుమార్, ఝాన్సీ, శ్రావణిలకు బహుమతులు లభించాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హైస్కూల్‌లో కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఓరుగంటి విశాలాక్షి, ఇన్‌చార్జి నాగలక్ష్మి తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## స్వాములకు అన్నదానం

**ప్రజాపక్షం/సూర్యాపేట:** జిల్లా కేంద్రంలోని శబరి నగర్‌లో శ్రీధర్మ శాస్తా అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగి ఎస్‌ఎస్‌ఆర్ ప్రసాద్ పాల్గొని ప్రారంభించారు. అంతకు ముందు గణపతి, సుబ్రమణ్యస్వామి, హరిహర పుత్ర అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి మహానైవేద్యం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాములకు అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్మశాస్తా అన్నదాన సేవా సమితి సభ్యులు ఎర్రంశెట్టి ఉపేందర్, వెంపటి పురుషోత్తం, తోట నరసయ్య, అంతటి విజయ్, రాచకొండ కృష్ణ, గొట్టిపర్తి శ్రీకాంత్, మేరెడ్డి ప్రకాష్, మైలారిశెట్టి కృష్ణ, చెంచల కృష్ణ, గుగులోతు వీరన్న నాయక్, కందికట్ల రమేష్ రత్నజ పాల్గొన్నారు.



## కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/ రామన్నపేట:** జిల్లా కేంద్రంలో ఈనెల 12, 13 తేదీల్లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్ ప్రోగ్రాంలో మండలంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరి తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, డీఈవో సత్యనారాయణ చేతులమీదుగా బహుమతులు అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, గైడ్ టీచర్లు మురళీ, రషీద్, లావణ్య, మహాలక్ష్మి , నరేష్, ప్రవీణ్ అభినందించారు.

## పాలకులు లేక పట్టించుకోని గ్రామపంచాయతీ

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని అనేక వార్డుల్లో చెత్తాచెదారంతో నిండి దుర్వాసనతో వార్డు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఐ



మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహా అన్నారు. శనివారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక వార్డుల్లో చెత్తాచెదారంతో దుర్వాసన వస్తున్న మురుగు కాల్వలు నిండి నీరు రోడ్డుపైకి వస్తున్నా గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని, దీంతో దుర్వాసన, దోమలతో, ఈగలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, కుక్కలతో, పందులతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలన్నారు.

## సెమిక్రిస్మస్ వేడుకలు

**ప్రజాపక్షం/కోదాడ:** స్థానిక కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో సెమిక్రిస్మస్ వేడుకలను విద్యార్థినులు ఘనంగా నిర్వహించి



నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.గాంధీ తెలిపారు. ఈ వేడుకలకు శనివారం ముఖ్య అతిధిగా కరుణ ముఖ్య అతిధిగా పాల్గొని ఏసు క్రీస్తు తన రాజ్య స్థాపన కోసం నీతి న్యాయ స్థాపన కోసం దేవుడిగా భూమి మీదకు మానవరూపం ధరించి రెండువేల సంవత్సరాల క్రితం ఈ భూమి మీదకు నీరుపేదగా జన్మించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సిహెచ్ నాగార్జున రావు, విభాగాధిపతులు నాగరాజు, నర్సింహరావు, లక్ష్మణ్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## వెంటనే కొనసాగించాలి

**ప్రజాపక్షం/కోదాడ:** నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలోగత 30 సంవత్సరాలుగా రెండు, మూడు వేయిలకు లిఫ్టులనే నమ్ముకుని జీవిస్తున్న పాత



సిబ్బందిని కొనసాగించాలని రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఎత్తిపోతల పథకం సిబ్బంది పథకం చైర్మన్‌లు బుర్రి శ్రీరాములు, ఉప్పులయుగందర్ రెడ్డి, పోతుగంటి సోమేశ్వరరావు, అంతయ్య, లింగారెడ్డి లు చర్చలు నిర్వహించారు. అనంతరం ఐఐటి చదువుకున్న సిబ్బందికి పంపు ఆపరేటర్లు, ఇతరులను వాచ్‌మెన్‌గా, మరికొంత మందిని లస్కర్లుగానియమించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, అప్పారావు, కృష్ణయ్య, మహేష్, చలపతి, శ్రీను, నారాయణ, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# 16న ప్రజావాణి రద్దు

**ప్రజాపక్షం/యాదాద్రి :** ఈ నెల 15,16వ తేదీలలో టీజీపీఎస్సీ గ్రూప్2 పరీక్షల నేపథ్యంలో డిసెంబర్ 16 సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు. టిజీపిఎస్సీ గ్రూప్ 2 పరీక్ష సందర్భంగా జిల్లా అధికారులు విధులు నిర్వహిస్తున్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేయడం జరిగిందన్నారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందనీ, ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# 320 కేసులు పరిష్కారం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** నేషనల్ లోక్ అదాలత్ రామన్నపేట జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నేషనల్ లోక్‌అదాలత్ సందర్భంగా రామన్నపేటలో వివిధ రకాలైన 320 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. ఈ సందర్భంగా వచ్చిన క్లైంట్స్‌కు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి.మజీద్, జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంతుగౌడ్, లింగయ్య, సత్తయ్య, మామిడి వెంకటరెడ్డి, శ్రవణ్‌కుమార్, బర్ల డేవిడ్, నకిరేకంటి మొగులయ్య, యాదాసు యాదయ్య, రమేష్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మల్లయ్య, కోర్టు సూపరింటెండెంట్ నారగోని గంగాభవాని, బాలగోని శివరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో పులుపురి కుటుంబాలను ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. పక్షవాతంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వెంకటేష్‌ను, కాలు శస్త్ర చికిత్సచేయించుకోని ఇంటి వద్ద ఉంటున్న బత్తుల శ్రీశైలంను, అనారోగ్యంతో బాధపడుతున్న బత్తుల ఉపేంద్రను, ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడిన తోరుపునూరి సంజీవను ఎమ్మెల్యే వీరేశం పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకోని వారికి ఆర్థిక సహాయ అందచేశారు. కార్యక్రమంలో రాజిరెడ్డి,జినుకల ప్రభాకర్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, జమీరొద్దిన్, అక్రమ్ పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలోని ఓల్డ్ సిటీకి (పాత ఊరు) చెందిన చేపురి సోమేశ్వర్ సాయి తండ్రి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో గత మూడు రోజుల క్రితం మృతి చెందారు. వారి కుటుంబాన్ని ఓల్డ్ సిటీ వాసులు పరామర్శించి రూ.30,000, 25 కేజిల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షులు కోరే మల్లేష్, ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ మాజీ కమిటీ ఛైర్మన్ మురారిశెట్టి మల్లేశం, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్లు దిగోజు శ్రీనివాస చారి, యాస గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



# ప్రతీ ఒక్కరితో ప్రేమగా మెలగాలన్నదే ఏసుతత్వం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ప్రతిఒక్కరితో ప్రేమగా మెలగాలన్నదే యేసుక్రీస్తు తత్వమని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. శనివారం యునైటెడ్ క్రిస్టియన్ మైనార్టీ ఫాస్టర్స్ అసోసియేషన్ హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు శామ్యూల్ గుండు ఆధ్వర్యంలో పట్టణంలోని వర్తకసంఘం భవనంలో మినీ సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. హైదరాబాద్ నుండి వాక్యోపదేశకులుగా విచ్చేసిన బిషప్ ఎస్.నెహెమ్యారావు మాట్లాడుతూ ఏసుక్రీస్తు లోకమునకు రక్షకుడిగా అవతరించినదని మానవాళిని రక్షించడానికే నని బోధించారు. నాగన్న గౌడ్ మాట్లాడుతూ ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని క్రైస్తవుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్,సైమన్ డేవిడ్ రాజు, దారులు రాంబాబు, యం.సామ్యూల్,యోహాశాపతు,దాసుబాబు,జాన్ పాల్,ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# డా|| ఎఎస్ రావు టాలెంట్ టెస్టులో సిటి విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/సూర్యాపేట:** ప్రతిష్టాత్మకమైన డాక్టర్ ఎఎస్ రావు అవార్డు కౌన్సిల్ టాలెంట్ టెస్టుల్లో జిల్లా కేంద్రంలోని సిటి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో రెండవ లెవల్‌కు అర్హత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆర్ ప్రకాష్ రెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో రాష్ట్ర స్థాయిలో శ్రీజ, ఎస్ సాయి సృజన, వై ప్రజ్ఞ, పి సాయి కుమార్, డి నంద కిషోర్, బి ప్రవీణ్, జి నితీషావర్ధినిలు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. 9వ తరగతిలో ఎస్ సాన్వి,



ఎ విద్యాచరణ్, ఆర్ వెంకట సాయి ప్రణవ్, కె దేహితారెడ్డి, జి దినేష్ కుమార్, ఆర్ శివాత్మిక, ఎం అశ్రీత్ రెడ్డిలు ర్యాంకులు సాధించారని చెప్పారు. ఇంతటి విజయానికి కారకులైన ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు.

# 17న ఇందిరా పార్క్ వద్ద ధర్నా విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/గుండాల :** ఈనెల 17న ఇందిరా పార్క్ వద్ద గ్రామ పంచాయతీ సిబ్బంది, కారోబార్లు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ పంచాయతీ జేఏసి మండల చైర్మన్ ఇటుకల పరశురాములు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వం పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, జీవో నెం. 51ని సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కేటగిరిల వారిగా వేతనాలు పెంచాలని, కారోబార్లు, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, బకాయి వేతనాల చెల్లింపులలో జరుగుతున్న జాప్యాంపై చర్యలు తీసుకోవాలని, రెండవ పిఆర్‌సి పరిధిలోకి జిపి సిబ్బందిని తీసుకురావాలని, ఆన్‌లైన్‌లో నమోదు కాని పేర్లను నమోదు చేసి నేరుగా వారికి కూడా వేతనాలు చెల్లించాలని, కార్మికుల సంఖ్య ను పెంచాలని, కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను, ఇండ్ల స్థలాలను కేటాయించాలని, మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 17న జరిగే ధర్నా కార్యక్రమాన్ని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆరోగ్య మేళా

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని అనంతారం గ్రామంలో శనివారం ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని ఎంఎల్‌హెచ్‌పి యమున ప్రారంభించి మాట్లాడారు. సిజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులను ప్రారంభంలోనే గుర్తించి మెరుగైన వైద్యం తీసుకొని నివారించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో గ్రామస్తులకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు టీకాలు ఇచ్చారు. ప్రతి గురువారం అనంతారం గ్రామంలోని సబ్ సెంటర్లో బిపి, షుగర్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పిహెచ్‌సి గుండాల, సుద్దాల, అనంతారం ఎంఎల్‌హెచ్‌పి, అంగన్‌వాడీ టీచర్ రేణుక, ఆశావర్కర్ సరిత, ఏఎన్ఎం నజీమా, గ్రామస్తులు పాల్గొన్నారు.





# దేవస్థాన నూతన కమిటీని ఏర్పాటు చేయాలని ఎంఎల్ఎకు వినతి

**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని శ్రీస్వయంభుగా వెలసిన శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటిని త్వరితగతిన ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాలె సామ్యేలు కోదాడ ఎంఎల్ఎ ఉత్తమ్ పద్మావతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవస్థాన నూతన కమిటి ప్రమాణ స్వీకార కార్యక్రమం రెండు,మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బరాఖత్‌గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జయ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఐఐటి ఫౌండేషన్‌కు కొలమానంగా ఉన్న డాక్టర్ ఎఎస్ రావు అవార్డు కౌన్సిల్‌లో జయ పాఠశాల విద్యార్థులు 2,5,6,8 ర్యాంకులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. శనివారం ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాలలో అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి మొత్తం 214 మంది విద్యార్థులు అర్హత సాధించగా వారిలో తమ పాఠశాలకు చెందిన 9,10వ తరగతి విద్యార్థుల్లో 57 మంది తమ పాఠశాల నుండి ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నతమైన ర్యాంకులు సాధించేలా కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జిల్లా పద్మ, బింగి జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సూర్యాపేట బిసి సంక్షేమ శాఖ అధికారిణిని సస్పెండ్ చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీ సంక్షేమ శాఖ సూర్యాపేట జిల్లా అధికారిణి అనసూయపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ బాలికల వసతిగృహంలో పారా మెడికల్ మొదటి సంవత్సరం చదువుతున్న సంధ్యను హాస్టల్‌ని సందర్శించడానికి వచ్చిన అధికారి నీకు క్రమశిక్షణ లేదు నాకు నమస్కారం పెట్టవా నేను ఒక జిల్లా అధికారిణంటూ విద్యార్థిని జుట్టు పట్టుకోని ముఖంపై విచక్షణ రహితంగా విద్యార్థులపై దాడి చేయడంతో అందరు విద్యార్థులు భయాందోళనలకు గురయ్యారని అన్నారు. విద్యార్థి వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిందన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అధికారిపై విచారణ చేపట్టి తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు.

# ఎరువులను ఎంఆర్‌పి ధరలకే అమ్మాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఫర్టిలైజర్ దుకాణాదారులు రైతులకు ఎరువులను ఎమ్మార్పీ ధరలకు అమ్మాలని జేడీఏ శ్రవణ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఆయన పరిశీలించి ఎరువుల నిల్వలను తనిఖీ చేసి మాట్లాడారు. రైతులకు దుకాణాదారులు నాణ్యమైన ఎరువులను ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని లేనట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏవో సైదానాయక్, ఏఈవో షఫి ఉన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన భోజన మెనూను ఆయన పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోని సీఎం రేవంత్‌రెడ్డి డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200శాతం పెంచిందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఆయన వెంట ఎంఈవో బాలునాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## సహపంక్తి భోజనం

**ప్రజాపక్షం/ మర్రిగూడః** మండలములోని గిరిజన, వెనుకబడిన తరగతుల, షెడ్యూల్ కులాల, వసతి గృహాలలో శనివారం మండల అధికారులు సహా పంక్తి భోజనాన్ని ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనం చేశారు, ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, తాసిల్దార్ బి శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య, వ్యవసాయ అధికారి, సంక్షేమ హాస్టల్లో అధికారులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్ః** మండల కేంద్రానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు శాగం పెద్దిరెడ్డి తల్లి శాంతమ్మ శనివారం మృతి చెందారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి వారి పార్థివదేహానికి సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, శాంతమ్మ కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలుపుతూ వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, హాలియా మున్సిపాలిటీ చైర్మన్ సలహాదారు యడవల్లి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## డైట్ చార్జీల ప్రారంభం



**ప్రజాపక్షం/దేవరకొండ;** పట్టణంలోని 8వ వార్డు గాంధీనగర్‌లో ఉన్న ఎస్సిడిడి బాలుర హాస్టల్లో శనివారం మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా పెంచిన డైట్ చార్జీలను ప్రారంభించారు. అనంతరం హాస్టల్‌ను తనిఖీ చేసి మెనూ పరిశీలించి విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ సుదర్శన్, వార్డు కౌన్సిలర్ భాగ్యలక్ష్మి, కృష్ణయ్య, సానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, హాస్టల్ వార్డెన్ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డైట్ మెనూ ప్రారంభం

**ప్రజాపక్షం/డిండి;** ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లకు 40 శాతం డైట్ చార్జీలు పెంచిన తరుణంలో శనివారం డిండి మండల కేంద్రంలోని బిసి బాలికల హాస్టళ్లో డైట్ మెనూ ను తహశీల్దార్ అంబటి ఆంజనే యులు ప్రారంభించారు. విద్యార్థినిలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు.



# అభివృద్ధిలో అగ్రగామిగా సాగర్



**ప్రజా పక్షం/ హాలియా :** నాగార్జునసాగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచుతానని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు .శనివారం హాలియా మున్సిపాలిటీలో అమృత్ మంచినీటి ట్యాంక్ ఫౌండేషన్‌కి శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ నాడు ఒక్క గుడిసె ఉన్న హాలియా పట్టణం నేడు అభివృద్ధి పథంలో పయనిస్తుందంటే దానికి కారణం ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాత కుందూరు జానారెడ్డి అనడంలో అతిశయోక్తి లేదన్నారు . బీఆర్ఎస్ పాలనలో హాలియా పట్టణంలో మంచినీటి వ్యవస్థ, పట్టణ అభివృద్ధి అస్తవ్యస్తం మారిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో పట్టణ ప్రజల దాహార్తి తీర్చడం కోసం అమృత్ మంచినీటి ట్యాంకుతో పాటు అస్తవ్యస్తంగా ఉన్న అండర్ గ్రౌండ్ మంచినీటి సౌకర్యం కోసం రూ.50 కోట్ల రూపాయల అంచనాలను అధికారులతో తయారు చేయించినట్లు తెలిపారు. దీనితో పాటు రూ.200 కోట్ల రూపాయలతో హాలియా పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి అంచనా వేయించి ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలో చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు, కుందూరు వెంకట రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, యడవల్లి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం, రామదుర్గారెడ్డి ఉన్నారు.

## విద్యార్థినుల ఉజ్వల భవిష్యత్తు కోసమే కామన్ డైట్



**ప్రజాపక్షం/ హాలియాః** పోటీ ప్రపంచంలో విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండడంతో పాటు ఉజ్వల భవిష్యత్తు కోసమే కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి అన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. శనివారం హాలియా పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కామన్ డైట్ మెనూ ప్రోగ్రాంను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని ఉద్దేశంతో కామన్ డైట్ మెనూ ప్రోగ్రాం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని చెప్పారు.గత ప్రభుత్వం ఎనిమిది ఏళ్లలో ఒక్కసారైనా డైట్, మెస్ చార్జీలు పెంచలేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామదుర్గారెడ్డి,ప్రిన్సిపాల్ భవాని,మునిసిపల్ మేనేజర్ ఎంఏ.రషీద్,మున్సిపల్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిట్టా జీవిత ఆశయ సాధన కోసం కృషి చేయాలి



**ప్రజాపక్షం/భువనగిరి :** దశాబ్దాల పాటు కొనసాగిన తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటం, ఉద్యమాల్లో భాగమైన జిట్టా భాలకృష్ణారెడ్డి త్యాగాలు, నిబద్ధత వెలకట్టలేనివని ఆయన అభిమానులు అన్నారు. శనివారం ఆయన 52వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శీలం క్రాంతి రెడ్డి, రత్నపురం శ్రీను, పాశం శంకర్ రెడ్డి, కస్తురి పాండు, సేవర్తి మధు, బరిగె శంకర్, దండబోయిన నవీన్, కాసాని వినోద్ కుమార్, దర్గయి గణేష్, ధశరథ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా శనివారం భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో ఫ్లెక్సీ చిత్రపటానికి జిట్టా అభిమాన సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామిడి యాదిరెడ్డి, కొమ్ము భానుచందర్, రామిడి నరేందర్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, చింతల శ్రీశైలం, వంగేటి జంగారెడ్డి, కాసుల సుధాకర్ గౌడ్, బలం రామకృష్ణ, శ్రీను, చీరాల నిఖిల్, గంగాదేవి లింగస్వామి, షైనీ సతీష్, చెరుకు సాయి గౌడ్ పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మున్సిపాలిటీ పరిధిలో మిగిలిపోయి అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సత్వరమే పూర్తి చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు తడక వెంకటేశ్వర్లు మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్ హస్తినాపురం కాలనీలో శనివారం పర్యటించి వార్డు ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకుని జరగాల్సిన పనులను పర్యవేక్షించారు. అంతర్గత సీసీ రోడ్లు, మురుగునీటి పారిశుద్ధ్యం, అండర్ గ్రౌండ్ ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో డ్రైనేజ్ స్టాగ్నెట్ స్పాట్లను గుర్తించి కాంట్రాక్టర్‌కు వివరించారు. వీలైనంత తొందరగా పనులను పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. కౌన్సిలర్ దారెడ్డి వేణుగోపాల్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవకుమార్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుక్క కుమార్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## మెస్‌ఛార్జీల పంపిణీ కార్యక్రమం



**ప్రజాపక్షం/నార్కట్ పల్లిః** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యాలయాల్లో మెస్ చార్జీలు పెంచిన సందర్భంగా మండల పరిధిలోని గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రజాపాలన ఉత్సవాలను పండుగల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయా స్పెషల్ ఆఫీసర్ లు విచ్చేసి పెంచిన మెస్ చార్జీల కార్యక్రమంను ప్రారంభించి పంపిణి చేశారు. మండలంలోని చిన్న నారాయణ పురం గురుకుల పాఠశాలలో కట్టంగూరు తాసిల్దార్ ప్రసాదు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి వారి తల్లిదండ్రులు తాసిల్దార్ టీచర్స్ కలిసి సహఫంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శమంతకమణి, ఏ ఓ గిరి ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ కృష్ణవేణి, సాజీయా, పేరెంటు కమిటీ ప్రధాన కార్యదర్శి కొమ్ముగిరి, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు





**ప్రజాపక్షం/నందికొండ:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పెంచిన డైట్ చార్జీలకు సంబంధించిన మెనూను పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి ల త ఆధ్వర్యంలో నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత,ఎంఈఓ తరి రాములు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలు సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మంచి పౌష్టికాహారం అందుతుందని తద్వారా విద్యార్థుల ఎదుగుదలకు ఇది దోహదపడు తుందన్నారు.

## మెస్ బకాయిలు విడుదల చేయాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** గత పది నెలలుగా పెండింగ్‌లో ఉన్న మెస్ బకాయిలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మ ణ్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డైట్ చార్జీలు పెంచామంటూ సంక్షేమ హాస్టళ్ళలో భోజనం చేస్తున్న ప్రజా ప్రతినిధులు పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలను విడుదల చేయాలని ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకువెళ్ళాలని కోరారు. వసతి గృహ అధికారులు అప్పులు తీసుకువచ్చి విద్యార్థులకు అన్నం పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మెస్ బకాయిలను విడుదల చేయాలని అన్నారు.

## దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ః** హుజూర్‌నగర్‌లోని శ్రీశిరిడిసాయి బాబా మందిరంలో శిరిడి సాయిసమాజం ఆధ్వర్యంలో దత్తత్రేయ జయంతి ఉత్సవాలను ప్రారంభించా రు. భక్తుల భజనలు, కోలాటాలచే ఏడు గుర్రాల రథంపై నగరపురవీధులలో దత్తత్రేయుణ్ణి ఊరేగింపు చేశారు. సాయిభక్తులచే భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు త్రిపురమళ్ళ అంజయ్య, కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు,తోడుపునూరి శేఖర్,ఆకుల రాము,కుక్కడపు రామ్మోహన్‌రావు,ఊరే వెంకయ్య, గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

